క్లుప్తంగా

దుస్తులు, బాణసంచా పంపిణీ



నడకుదురు వృద్ధాశ్రమంలో జేసీ సమకూర్చిన దుస్తులు, టపాసులు అందజేస్తున్న స్థానికులు

కరప: మండలం నడకుదురులోని జనావళి వృద్ధుల అనాథాశ్రమంలో ఆదివారం దేవదాయశాఖ జాయింట్ కమిషనర్, సింహాచలం దేవాస్థానం ఈఓ వేండ్ర త్రినాథరావు సమకూర్చిన దుస్తులు, బాణసంచా సామగ్రి, పండ్లు, స్వీట్లు, సబ్బులు, పేస్టులు, అవసరమైన మందులు పంపిణీచేశారు. 17 ఏళ్లుగా ఏటా ఆయన నడకుదురు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు, టపాసులు పంపిణీ చేస్తుంటారు. జనావళి వృద్ధుల అనాథాశ్రమం వ్యవస్థాపకుడు మందపల్లి శ్యామ్, దేవదాయశాఖ ఈఓ వద్దాది సత్తిబాబు, విశ్రాంత వార్డెన్ ఎంవీ నరసింహమూర్తి, చీరట్ల శ్రీను, వెంటూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సలహాలు సమాజానికి అవసరం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న ప్రేయర్ టీం సభ్యులు

బోట్‌క్లబ్: వృద్ధుల సలహాలు సూచనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ప్రేయర్ టీం సభ్యులు పేర్కొన్నారు. స్థానిక సంతోష్‌నగర్‌లో ఉన్న రెడ్‌క్రాస్ వృద్ధాశ్రమంలో ఆదివారం సభ్యులు వృద్ధులకు కొత్త దుస్తులు, ఆహారం అందించారు. కార్యక్రమంలో రావు, పాల్ వరప్రసాద్, సైమన్, రిచర్డ్సన్, సతీష్, జోసెఫ్, డేనియల్, సుగుణరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బోట్‌క్లబ్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్థానిక ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పిఠాపురం మండలం జల్లూరు గ్రామానికి చెందిన బత్తిన వెంకటలక్ష్మి, శంఖవరం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కర్రి మణికంఠలకు ఈ సహాయం మంజూరైంది.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్‌ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
ఆర్‌ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313

వెలుగుల పండగొచ్చింది..

- నగరానికి దీపావళి శోభ
- బాణసంచా కాల్చులకు పిల్లాపెద్దా అంతా సమాయత్తం
- బాణసంచా విక్రయాలకు ప్రత్యేక ఏర్పాట్లు
- నగరంలో 135 స్టాళ్లు
- వానదేవుడిని రావొద్దంటున్న వ్యాపారులు, ప్రజలు



మెక్లారిన్ గ్రౌండ్‌లో దీపావళి సామాన్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు



స్థానిక ఐటీఐ రోడ్డులో దీపావళి ప్రమిదలు కొంటున్న మహిళ

బోట్‌క్లబ్/కాకినాడ రూరల్: దీపావళి అంటే ఇంటిల్లిపాదీ ఎంతో సంతోషంగా చేసుకునే పండగ. టపాసులు కాల్చడానికి పిల్లలు ఏడాదంతా ఎదురుచూస్తుంటారు. సంతోషాల దీపావళిని ఆనందకర వాతావరణంలో జరుపుకోవాలని, బాణసంచా కాల్చడంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పర్యావరణహిత టపాసులు మాత్రమే కాల్చాలని వారు కోరుతున్నారు. మరోవైపు దీపావళి సామగ్రి విక్రయించడానికి తాత్కలిక స్టాళ్ల ఏర్పాట్లు చేశారు. కాకినాడ నగరంలో స్థానిక మెక్లారిన్ హైస్కూల్, బోట్‌క్లబ్, డీసీఎంస్ గోడౌన్ వద్ద మొత్తం 135 తాత్కాలిక స్టాళ్లు ఏర్పాటు చేసుకుని దీపావళి సామాన్లు విక్రయిస్తున్నారు. శనివారం నుంచి సామాన్లు విక్రయానికి అధికారులు అనుమతులు ఇవ్వడంతో ఆయా దుకాణాల్లో సామగ్రి విక్రయానికి సిద్ధం చేసుకున్నారు. దీంతో సామాన్లు విక్రయించే దుకాణాలు రద్దీగా మారాయి. నగరంలో పలు వీధుల్లో దీపావళి ప్రమిదలు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేయడం, ప్రజలు వాటిని కొనుగోలు చేసేందుకు రావడంతో ఆయా దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. ఇక దీపావళి సామాన్లు కొనుగోలు చేసేందుకు స్థానిక మెక్లారిన్ హైస్కూల్ వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో అక్కడ రద్దీ నెలకొంది.

హడలెత్తిస్తున్న వాతావరణం

శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు వర్షం కురుస్తూనే ఉంది. మధ్యాహ్నం 3 గంటల వరకూ తెరిపి ఇచ్చినా మళ్లీ చినుకులు పడడంతో, ఆకాశంలో మబ్బులు ఉండడంతో బాణసంచా విక్రయ దుకాణదారులు హడలిపోతున్నారు. ఒకసారి చిరుజల్లు పడడంతో తాము తెచ్చుకొన్న సామగ్రి అమ్ముడుకాకుంటే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందారు. అయితే మబ్బు మాత్రం అలాగే ఉండడంతో వర్షం కురవకూడదని దేవుడికి మొక్కుకున్నారు. ఈ నిల్వ కానీ అమ్ముడుకాకుంటే మళ్లీ ఏడాది వరకూ వీటిని దాచిపెట్టుకోవాలని, ప్రస్తుతం దుకాణానికి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు దుకాణ యజమానులు తెలిపారు. లాభాలు రాకున్నా కనీసం పెట్టుబడులు వస్తే చాలని వ్యాపారులు కోరుకుంటున్నారు.

నిబంధనలు పాటించాల్సిందే

దుకాణాల మధ్య 10 అడుగుల దూరం ఉండాలి. ప్రతి స్టాల్ ముందు బక్కెట్లతో ఇసుక, డ్రమ్ముల్లో నీరు ఉంచుకోవాలి. సక్రమమైన విద్యుత్ వైరింగ్ ఉండాలి. విద్యుత్, ఫైర్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి. దుకాణాల ఏర్పాటుకు ఐరన్, సిమెంట్ సీట్లు మాత్రమే వాడాలి. దుకాణాల్లో చిన్న పిల్లలు ఉంటే కేసులు నమోదు చేస్తారు. ప్రమాదం సంభవిస్తే దుకాణదారులు, వినియోగదారులు తప్పించుకునేందుకు రెండు దారులు ఉండాలి.

అప్రమత్తంగా ఉండాలి

- బాణసంచా లేదా వేడి ద్రవాల వల్ల గాయమైనప్పుడు ముందుగా బాధితుడిని అగ్ని ప్రమాదం నుంచి దూరంగా తీసుకువెళ్లాలి. శరీరంపై ఉండే బట్టలు మండుతుంటే వాటిని నీటితో చల్లబరచి నెమ్మదిగా తొలగించాలి. వెంటనే శరీరాన్ని చల్లని నీటితో 15 నుంచి 20 నిముషాలు పాటు శుభ్రం చేయాలి. ఇలా చేయడం వలన చర్మంపై వేడి తగించడానికి సహాయపడుతుంది.
- గాయమైన శరరంపై ఐస్ పెట్టడం, పేస్టులు, పసుపు, నూనెలు, పిండి వంటి పదార్థాలు రాయరాదు. దీని వలన ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది.
- చల్లని నీటితో శుభ్రం చేసిన తరువాత స్టెరైల్ గాజ్ లేదా శుభ్రమైన గుడ్డను కప్పి హాస్పిటల్‌కు తరలించాలి.
- ఒకవేళ కాలిన చర్మంపై దుస్తులు అంటుకుపోతే అవి బలవంతంగా లాగకూడదు. అలా చేస్తే చర్మం చీలిపోతుంది. బట్టలు అతుక్కుపోయిన ప్రదేశాన్ని కత్తిరించకుండా ఉంచి మిగిలిన చోట తీసివేయాలి.
- పిల్లలు, వృద్ధులు అగ్ని ప్రమాదానికి గురైతే వారి చర్మం బలహీనంగా ఉండడంతో గాయాలు లోతుగా ఉంటాయి. ఇంటి వైద్యాలు మానుకుని వెంటనే వైద్యుడి వద్దకు తీసుకువెళ్లాలి.
- గాయాలైన వారిలో శరీర ద్రవాలు, ప్రొటీన్ ఎక్కువగా కోల్పోయే అవకాశం ఉండడంతో నీరు, కొబ్బరి నీరు, పాలు, ద్రవ ఆహారం తీసుకోవాలి. ఒకవేళ నొప్పి, వాంతులు అయితే బలవంతంగా తీసుకోరాదు.

టపాసులు కాల్చేటప్పుడు..



టపాసులు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే వెలిగించాలి, కాటన్ బట్టలు వేసుకోవాలి. నీళ్ల బకెట్, బ్లాంకెట్ దగ్గర ఉంచుకోవాలి. కాలిన గాయానికి వెంటనే చల్లని నీరు పోయాలి. కాలిన గాయాలను తేలిగ్గా తీసుకుంటే జీవితాంతం మచ్చగా మిగిలిపోతుంది. వెలుగులు నింపే పండగ విషాదాంతం కాకుండా జాగ్రత్తలు పాటించాలి.

ప్లాస్టిక్ సర్జన్ బి.సురేంద్రనాథ్

వ్యాపారం చాలా తక్కువగా ఉంది



గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది దీపావళి వ్యాపారం చాలా తక్కువుగా ఉంది. ఒక్క రోజు మాత్రమే వ్యవధి ఉంది. గత ఏడాదైతే షాపులో అడుగు పెట్టేందుకు వీలు లేకుండా కొనుగోలుదారులు ఉండేవారు. ఈ ఏడాది మాత్రం స్టాకు కదలడం లేదు. పెట్టుబడులు కూడా ఎక్కువగా పెట్టాం. ఈ ఏడాది నష్టాలు తప్పేలా లేవు.

దంగేటి సతీష్, బాణసంచా దుకాణ యజమాని

రేట్లు ఎక్కువగా ఉన్నాయి



ఇంటిలో ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి కోసం దీపావళి సామాన్లు కొనుగోలు చేసేందుకు దుకాణానికి వెళ్లాను. రేట్లు భయపడేలా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే సామాన్లు రేట్లు కాస్త పెరిగాయి. అయినా పిల్లల కోసం కొనడం తప్ప లేదు.

అంకంరెడ్డి రామునాయుడు, కొనుగోలుదారుడు.

పెద్దల సమక్షంలో బాణసంచా కాల్చండి

బోట్‌క్లబ్: పిల్లలు పెద్దల సమక్షంలోనే బాణసంచా కాల్చాలని రాష్ట్ర నేత్ర వైద్యుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ రావుల శ్రీరామ్ అన్నారు. స్థానిక రోటరీ హాల్‌లో ఆదివారం రోటరీక్లబ్‌లో రోటరీ గోల్డెన్ జుబ్లీక్లబ్ సమావేశం నిర్వహించారు. బాణసంచా కాలుస్తున్నప్పుడు వచ్చే వెలుగు, పొగ నుంచి కళ్లను రక్షించుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వీలుంటే కంటి అద్దాలను వినియోగించాలని అన్నారు. ఎన్ని జాగ్రత్తలు చెప్పినప్పటికీ పిల్లలు ఉత్సాహం కొద్దీ వాటిని పెడచెవిన పెడుతుంటారని, అందుకనే తల్లితండ్రులు, లేదా పెద్దల పర్యవేక్షణలో తగిన అప్రమత్తతతో బాణసంచా కాల్చాలని ఆయన వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు సమీపంలో ఉన్న కంటి ఆసుపత్రులు వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.

గ్రూప్ టెంపుల్స్ ఈఓగా జగదీశ్వరరావు



పెద్దాపురం (సామర్లకోట): గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారిగా జగదీశ్వరరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పెద్దాపురం గ్రూప్ టెంపుల్స్ ఈఓగా పని చేసిన సాయిప్రసాద్ బదిలీ కావడంతో ఏలూరు జిల్లా నుంచి జగదీశ్వరరావును నియమించగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 22 నుంచి ఆలయంలో కార్తిక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు.

సూర్యనమస్కారాలు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలోని శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిన ఆదివారం పర్వదినం సందర్భంగా సూర్యనమస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు ఈ కార్యక్రమాన్ని పండితులు ప్రారంభించారు. సూర్యభగవానుడికి వివిధ అసనాలలో ఈ నమస్కారాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి తీర్థ ప్రసాదాలు నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

నీట మునిగిన రాపాక గార్డెన్



ముంపునకు గురైన రాపాక గార్డెన్

కాకినాడ రూరల్: మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో ఏడీబీ రోడ్డును ఆనుకుని ఉన్న రాపాక గార్డెన్ నీట మునిగింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన వర్షంతో రమణయ్యపేట వద్ద నీరు పోయే మార్గం మూసుకుపోవడంతో నీరు ఎగదన్ని ముంపునకు కారణమైంది. స్థానికులు ఈ సమస్యను సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన డ్రైనేజీ అధికారులకు సమస్య వివరించారు. దీంతో వారు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాలువ వంతెనపై నిర్మాణానికి వేసిన గ్రావెల్ అడ్డంగా ఉందని గుర్తించి దానిని జేసీబీతో తొలగించారు. దీంతో సాయంత్రానికి రాపాక గార్డెన్‌లో నీరు తగ్గుముఖం పట్టింది.



రమణయ్యపేట కాలువపై వంతెన కోసం వేసిన గ్రావెల్‌ను జేసీబీతో తొలగిస్తున్న సిబ్బంది

కార్తికానికి పీఠికాపురి సన్నద్ధం

- ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేసిన అధికారులు
- పుణ్య స్నానాలకు పాదగయ పుష్కరిణి సిద్ధం
- 22 నుంచి మాసోత్సవాలు ప్రారంభం
- కుక్కుటేశ్వరుని దర్శన వేళల పెంపు



కార్తిక ఉత్సవాలకు సిద్ధమైన పాదగయ క్షేత్రం

పిఠాపురం: నేటి నుంచి పవిత్ర కార్తికమాసం ప్రారంభం కానుంది. శనివారం పాడ్యమి దీపాలు వెలిగించడంతో భక్తులు పూజలకు సిద్ధమవుతున్నారు. ఆలయాల్లో ఆకాశ దీపాలతో కార్తిక పూజలకు శ్రీకారం చుట్టనున్నారు. పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మాసం కావడంతో పాదగయ పుణ్యక్షేత్రంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లతో పాటు, అభిషేకాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పాదగయ పుష్కరిణిలో పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపారు. ఈ పుష్కరిణిలో స్నానాలకే భక్తులు ప్రాధాన్యం ఇస్తుంటారు. మహిళలు ఇక్కడ పుణ్య స్నానాలు ఆచరించి పుష్కరిణిలో కార్తిక దీపాలను వదులుతుంటారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వీలుగా ఆలయ ఆవరణలోని దత్తాత్రేయ కళ్యాణ మండపాన్ని సిద్ధం చేస్తున్నారు. కార్తికం తొలి రోజు నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో నిత్యం స్వామి వారికి లక్షపత్రి పూజ, అభిషేకాలు, మంత్రపుష్పాలు, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని భక్తులు శివ దీక్షలు స్వీకరిస్తున్నారు.

దర్శన వేళల పెంపు

కార్తికమాస పూజల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం కుక్కుటేశ్వరస్వామి దర్శన వేళలను పెంచినట్లు అధికారులు తెలిపారు. ప్రతి రోజు తెల్లవారు జామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామి వారి ఆలయం తెరచి ఉంచనున్నారు. భక్తుల సంఖ్యను రద్దీని బట్టి మరింత సమయం తెరచి ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు

పవిత్ర కార్తిక మాసంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశాం. దూరప్రాంత భక్తులకు ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక పూజల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నాం. ఆన్‌లైన్ పూజలకు టిక్కెట్లు తీసుకున్న వారి పేరున వారు కోరుకున్న రోజు పూజలు చేసి ప్రసాదాలు పోస్టు ద్వారా పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. సోమవారాలు వంటి పర్వదినాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులందరికీ స్వామి వారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నాము. కార్తిక దీపారాధనలకు అనువుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఈఓ, పాదగయ క్షేత్రం

మార్గాలా.. మడుగులా..?


- గురజనాపల్లి రోడ్డుకు మోక్షమెప్పుడో
- ధ్వంసమైన రోడ్డుతో ప్రయాణం నరకం
- అడుగడుగుకో గొయ్యితో అవస్థలు
- పాలకుల తీరుపై ప్రజల నిరసన



ధ్వంసమైన గురజనాపల్లి నుంచి యానాంవైపు వెళ్లే రోడ్డు

కరప: రహదారులపై ప్రయాణానికి భద్రత లేకుండా పోయిందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు మండలాలను అనుసంధానించే రోడ్డు ధ్వంసమవ్వడంతో ప్రయాణం నరకప్రాయమవుతోందని వారంటున్నారు. కరప, తాళ్లరేవు మండలాలను అనుసంధానం చేసే గురజనాపల్లి రహదారి అడుగడుగునా గోతులు పడటంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. గోతులమయమైన రహదారులపై వెళ్తుంటే ఎప్పుడు ఏ ప్రామాదానికి గురవుతామోనని భీతిల్లుతున్నారు.

మండల ప్రజలు తాళ్లరేవు మీదుగా యానాం వైపు వెళ్లాలన్నా, తాళ్లరేవు మండల వాసులు కరప మండలం రావాలన్నా గురజనాపల్లి రోడ్డుగుండానే ప్రయాణిస్తుంటారు. కరప, అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జెడ్.భావారం, కొరుపల్లి, పెనుగుదురు, నడకుదురు తదితర గ్రామాల ప్రజలు తాళ్లరేవు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు ఈ రహదారే దగ్గరి మార్గం. పెనుగుదురు, నడకుదురు గ్రామాల్లోని ఉప్పు కార్మికులు ఆ మడుల్లో పనిచేసేందుకు గురజనాపల్లి రోడ్డు ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. గురజనాపల్లి, ఉప్పలంక గ్రామస్తులు కరప రావాలంటే ఈ రహదారి నుంచే వస్తుంటారు. నిత్యం వివిధ వాహనాల రాకపోకలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. అటువంటి గురజనాపల్లిరోడ్డు పూర్తిగా ధ్వంసమై వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. గురజనాపల్లి రోడ్డులో గోతులకు తోడు రోడ్డు మార్జిన్లలో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునేందుకు పక్కకు వెళుతుంటే ముళ్లపొదలు గీరుకుపోయి, గాయాలవుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. గోతుల్లో పడడం వల్ల ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయంటున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన చోదకులకు గోతులు కనపడక గాయాల పాలై ఆస్పత్రి పాలవుతున్నా పట్టించుకునేవారు లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గురజనాపల్లి వంతెనవద్ద రోడ్డు దుస్థితి



గురజనాపల్లి సమీపంలో ధ్వంసమైన రహదారి

ప్రమాదాల పాలవుతున్నాం



గురజనాపల్లి రోడ్డు గోతులు పడి ప్రమాదకరంగా తయారైంది. ఈ రోడ్డును వేయించాలని ప్రజలు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. ద్విచక్రవాహనం నడపాలంటే భయమేస్తోంది. సైకిళ్లు, మోటారు సైకిళ్లపై వెళ్తుంటే గోతుల్లోపడి అదుపుతప్పి ప్రమాదాల పాలవుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి గురజనాపల్లి రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకోవాలి.

పబ్బినీడి కృష్ణ, గురజనాపల్లి

బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది:



గురజనాపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసమవడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే ఏ ప్రమాదం జరగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. గోతులు పడ్డ రోడ్లపై రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడాల్సి వస్తోంది. ప్రయాణికుల ఇబ్బందులను గమనించి గురజనాపల్లి రోడ్డు పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

బందారు సతీష్, పెనుగుదురు

జీఓ 11 వెనక్కు తీసుకోవాలి

సామర్లకోట: సచివాలయ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఓ 11ను వెంటనే వెనక్కు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వేట్లపాలెం సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు వీరబల్లలోవరాజు, మారిశెట్టి రమణ ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 40 రోజులుగా నిరసనలు తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధుల పేరుతో కొంతమందిని పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, సర్వే విధులు తప్పనిసరిగా చేయాలని జీఓ తీసుకురావడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యకం చేశారు. సర్వేల విముక్తి కోసం తాము పోరాడుతుంటే దానిపై జీఓ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మూడు నెలలకు ఒకసారి మాత్రమే ఒక సర్వే ఉంటుందని హామీ ఇచ్చి కూడా ప్రభుత్వం అప్పగించిన పనులన్నీ కొత్త జీఓ 11లో జోడించి తమను కించపరుస్తున్నారని తెలిపారు.

మరిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెద్దాపురం (సామర్లకోట): స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేసి, ఏర్పాట్లను పరిశీలించారు.